# అటల్ పెన్షన్ యోజన

భారత ప్రభుత్వం తరపున ఒక హామీపూరిత పెన్షన్ పథకం

(కనిష్ఠ పెట్టుబడి, వృద్ధాప్యంలో గరిష్ఠ ప్రయోజనాలు)

మీ వయస్సు 18 నుంచి 40 ఏళ్లలోపు ఉంటే మీరు అటల్ పెన్షన్ యోజనలో చేరవచ్చు. మీ సమీపంలోని బ్యాంక్ బ్రాంచ్/పోస్టాఫీసును నేడే సంప్రదించండి.

** అక్టోబర్ 1, 2022 నుంచి ఎవరైతే ఆదాయపన్ను చెల్లింపుదారు (ఆదాయ పన్ను చట్టం, 1961 ప్రకారం) అయి ఉంటారో వారు ఈ పథకంలో చేరేందుకు అనర్హులు.*

**మరిన్ని వివరాల కోసం దయచేసి వీటిని సందర్శించండి.**

- PFRDA Website: https://www.pfrda.org.in/ >>NPS>>Atal Pension Yojana>>APY Scheme details, https://www.pfrda.org.in/>>NPS>>Atal Pension Yojana>>FAQs.
- Protean- CRA Website: www.npscra.nsdl.co.in >>Home>>Atal Pension Yojana>>Introduction >>APY Scheme details, www.npscra.nsdl.co.in >>Home>>Atal Pension Yojana>>FAQ's>>APY FAQ's.
- సందేహాల తక్షణ నివృత్తి కోసం ప్రోటియన్ CRA వెబ్సైట్లో APY చాట్‌బాట్ (KYNA) అందుబాటులో ఉంది.

లేదా

- NPS Trust Website: http://www.npstrust.org.in >>Atal Pension Yojana >> APYSchemedetails.pdf, http://www.npstrust.org.in >>Atal Pension Yojana >>APYFAQs10092015.pdf

లేదా

- పీఎఫ్ఆర్‌డీఏకి చెందిన అటల్ పెన్షన్ యోజన హెల్ప్‌డెస్క్ (టోల్ ఫ్రీ నెంబర్) 1800 110069కి కాల్ చేయండి

లేదా

- APY పోడ్‌కాస్ట్ వినండి

లేదా

- APY వీడియోను యూట్యూబ్‌లో చూడండి

**APY ప్రాథమిక వివరాలు**

- 60 ఏళ్ల వయస్సు తర్వాత భారత ప్రభుత్వం ప్రతీ నెలా అందించే హామీపూరిత కనీస నెలవారీ పెన్షన్ రూ.1000, రూ.2000, రూ.3000, రూ.4000 రూ.5000 ఎంచుకునే సౌలభ్యం APY కల్పిస్తుంది.
- APY ఖాతా తెరిచేందుకు సదరు వ్యక్తి భారతీయులై ఉండాలి, వారి వయస్సు 18 నుంచి 40 ఏళ్లలోపు ఉండాలి, వారు ఆదాయ పన్ను చెల్లింపుదారు అయి ఉండకూడదు.
- APY ఖాతా తెరిచే సమయంలో నామినేషన్ అందించి, భాగస్వామి వివరాలు అందించడం తప్పనిసరి.
- మీ సేవింగ్స్ బ్యాంక్ ఖాతా నుంచి ఆటో డెబిట్ సదుపాయం ద్వారా ప్రతీ నెలా లేదా ప్రతీ మూడు నెలలకు లేదా ప్రతీ ఆరు నెలలకొకసారి ఈ చెల్లింపులు జరపవచ్చు

**60 ఏళ్ల వయస్సు వచ్చిన తర్వాత మూడు ప్రయోజనాలు**



1. చందాదారుకు ప్రతీ నెలా రూ.1000 నుంచి రూ.5000గా జీవితాంతం కనీస గ్యారెంటీ పెన్షన్



2. చందదారు మరణించినట్లు అయితే అదే పెన్షన్ మొత్తం జీవిత భాగస్వామికి జీవితాంతం అందజేయడం జరుగుతుంది.




3. చందాదారు, జీవిత భాగస్వామి మరణించినట్లు అయితే 60 సంవత్సరాల వరకు జమ అయిన పెన్షన్ సంపదను నామినీకి అందజేయడం జరుగుతుంది.

**APYలో చేరడం ఎలా**

- దరఖాస్తు ఫామ్ నింపి మీ బ్యాంకుకు అందజేయండి.

లేదా

- ఆధార్ eKYC ఉపయోగించి ఆన్‌లైన్‌లో జాయిన్ అవండి https://enps.nsdl.com/eNPS/ApySubRegistration.html

లేదా

- APY మొబైల్ అప్లికేషన్ ద్వారా APY రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇది APY వినియోగదారులకు ఉచితంగా లభిస్తుంది. ఆండ్రాయిడ్ వినియోగదారులు గూగుల్ ప్లే స్టోర్‌లో APY మరియు NPS Life అని సెర్చ్ ఆప్షన్‌లో టైప్ చేసి APY మొబైల్ అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

లేదా

- మీ బ్యాంకు నెట్‌బ్యాంకింగ్ ఉపయోగించి లాగిన్ అయి (ఒకవేళ మీకు బ్యాంకు అందిస్తున్నట్టు అయితే) జాయిన్ అవండి.

లేదా

- మీ బ్యాంకు వెబ్ పోర్టల్‌లోకి వెళ్లి ఒకవేళ మీకు బ్యాంకు అందిస్తున్నట్టు అయితే) నేరుగా APY అప్లై చేసుకోండి.

గమనిక: ఇంగ్లీష్ మరియు ఇతర భాషల మధ్య ఈ బ్రోచర్ యొక్క ఏదైనా అనువదించబడిన సమాచారం యొక్క అర్థాల మధ్య ఏదైనా వ్యత్యాసం ఉంటే, ఇంగ్లీష్ వెర్షన్ యొక్క అర్థం ఖచ్చితంగా ఉంటుంది.